## సాహితీ విరూపాక్షుడు

# విద్వాన్ విశ్వం



సంపాదకులు

డా॥ నాగసూరి వేణుగోపాల్

కోడీహళ్లి మురళీమోహన్

సాహితీ విరూపాక్షుడు

# విద్వాన్ విశ్వం

సంపాదకులు

డా॥ నాగసూరి వేణుగోపాల్

కోడీహళ్లి మురళీమోహన్

అబ్జక్రియేషన్స్

సాహిత్య సాంస్కృతిక సంస్థ

(రి.నెం. 6628/99)

హైదరాబాద్

**SĀHITĪ VIRŪPAKSHUDU VIDWAN VISWAM**

A compilation of works on & by vidwan viswam

Editors : Dr. Nagasuri venugopal
Kodihalli murali mohan

Publication Number : 5

First Edition : December 2011

Price : Rs. 200/-

1000 Copies

For Copies :
**K. Murali Mohan**
9111, Block 9A
Janapriya mahanagar
Meerpet
Hyderabad 500 097
Ph: 9701371256

DTP& Printing
**Himalaya Graphics**
Chikkadapalli
Hyderabad 500 020
Ph : 66100227

# నైవేద్యం

బహుముఖ ప్రజ్ఞాశాలి, మానవతావాది అయిన విద్వాన్ విశ్వంగారికి లభించవలసినంత గుర్తింపు లభించలేదు. కారణాలు ఏమైనా వారి ప్రతిభకు మనం తగిన పట్టం కట్టలేదు. విశ్వవిద్యాలయాలలో పి.హెచ్‌డి స్థాయిలో విద్వాన్‌విశ్వం రచనలపై కనీసం ఒక్క పరిశోధన కూడా వెలుగు చూడలేదు. సారస్వతలోకం వారిపై శీతకన్ను వేసిందనడానికి ఇంతకన్న వేరొక తార్కాణ మక్కరలేదు. విద్వాన్ విశ్వంగారి విరాట్ స్వరూపాన్ని పూర్తిగా ఆవిష్కరించలేక పోయినా కొంతలో కొంత వారి జీవన, రచనా రీతులను ఈ పుస్తకం తెలియజేస్తుంది. ఈ పుస్తకాన్ని నాలుగు అధ్యాయాలుగా విభజించాం. విశ్వంగారు తమ హృదయాన్ని తామే ఆవిష్కరించే సందర్భంలో చెప్పుకొన్న మాటలనే ఈ అధ్యాయాలకు శీర్షికలుగా నిర్ణయించాం. 'విశ్వజీవి'లో విశ్వంగారి జీవితాన్ని, సాహిత్యాన్ని, వారిపై గల అభిప్రాయాల్ని, వారితోగల పరిచయాలను వివరించే వ్యాసాలున్నాయి. 'విశ్వరూపి'లో విశ్వంగారు నడిపిన శీర్షికలు తెలుపు-నలుపు, మాణిక్యవీణలతో పాటు మరికొన్ని వ్యాసాలున్నాయి. 'విశ్వభావి' అనే అధ్యాయంలో రచయిత మాటలు, పీఠికలు, పుస్తక సమీక్షలు చేర్చాము. చివరి అధ్యాయం 'విశ్వమేవ'లో విశ్వంగారి సందేశాలు, ఇంటర్వ్యూలు ఉన్నాయి. పలువురి రచనల సమాహారం కనుక ఈ పుస్తకంలో పునరుక్తులు, పునరుటంకాలు కన్పించవచ్చు, కొన్నికొన్ని వైరుధ్యాలు అగుపించవచ్చు. కానీ ఇవేవీ పుస్తక పఠనానికి ఆటంకం కాబోవు. ఈ పుస్తకాన్ని సమగ్రంగా చదివితే విద్వాన్ విశ్వంగారి జీవితం గురించి రచనల గురించి ఒక స్పష్టత ఏర్పడుతుంది. త్వరలో ( 2015 సం॥లో) విద్వాన్‌విశ్వంగారి శతజయంతిని ఆంధ్రదేశం జరుపుకోనున్న సందర్భంలో ఆ సాహితీ పూర్ణ చంద్రునికి మేము సమర్పిస్తున్న ఓ నూలుపోగు ఇది.

**- డా॥ నాగసూరి వేణుగోపాల్**
**కోడీహళ్లి మురళీమోహన్**

# కృతజ్ఞతలు

ఈ పుస్తకంలోని వ్యాసాలను వ్రాసిన రచయితలకు, ప్రచురించిన పత్రికల సంపాదకులకు, యాజమాన్యానికి, ఆకాశవాణి వారికి, శ్రీ బాపుగారికి, శ్రీ ఆశావాది ప్రకాశరావుగారికి, శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి గారికి, శ్రీ పందిరి కృష్ణమోహన్ గారికి, శ్రీ కస్తూరి మురళీకృష్ణగారికి, హిమాలయ గ్రాఫిక్స్ శ్రీ సూర్యచంద్రారెడ్డిగారికి, శ్రీ ఎస్వీ కృష్ణగారికి, శ్రీమతి రవిప్రభ గారికి, కుమారి సబితకు కృతజ్ఞతలు.

– సంపాదకులు



విశ్వజీవి.................................... 7-106

విశ్వరూపి ............................ 109-201

విశ్వభావి ............................ 203-250

విశ్వసేవ................................ 253-263

# విశ్వజీవి


| | |
|---|---|
| కల్లూరు అహోబలరావు | 7 |
| డా॥ దివాకర్ల వెంకటావధాని | 10 |
| యదాటి కాశీపతి | 15 |
| రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ | 23 |
| తిరుమల రామచంద్ర | 26 |
| వేలూరి శివరామశాస్త్రి | 28 |
| విశ్వనాథ సత్యనారాయణ | 30 |
| ఆరుద్ర | 36 |
| దాశరథి | 45 |
| అద్దేపల్లి రామ్మోహనరావు | 48 |
| పున్నమరాజు నాగేశ్వరరావు | 61 |
| భూమన్ | 68 |
| మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి | 75 |
| మాలతీ చందూర్ | 80 |
| మహీధర్ రామ్మోహనరావు | 81 |
| ఏటుకూరి బలరామమూర్తి | 84 |
| వెలుదండ నిత్యానందరావు | 85 |
| సీమసాహితి | 89 |
| ఎం.ఎ.రెడ్డి | 91 |
| కలువగుంట రామమూర్తి | 93 |
| నాగసూరి వేణుగోపాల్ | 97 |


## శ్రీ విద్వాన్ విశ్వం

**- కల్లూరు అహోబలరావు**

జననము : 21-10-1915

తల్లి : శ్రీమతి లక్ష్మమ్మ, తండ్రి : శ్రీ రామయ్య

జన్మస్థలము : తరిమెల; అనంతపురం తా॥, జిల్లా

ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక పాఠకులకు విద్వాన్ విశ్వంగారి పేరు తెలియనిది కాదు. అందలి "మాణిక్యవీణ" శీర్షిక చాలానాళ్లుగా వారు నిర్వహిస్తూ అనేక విషయములను వ్రాస్తున్నారు. పత్రికా రచయితగా, కవిగా, పండితుడుగా, అనువాదకుడుగా, సంపాదకుడుగా పేరు తెచ్చుకొన్న విశ్వంగారు ప్రస్తుతము తిరుపతి తిరుమల దేవస్థానంవారి ప్రచురణ విభాగంలో సంపాదకులుగా పనిచేయుచున్నారు.

వ్రాసినవి లెక్కలేనన్ని పుస్తకాలేయైనా, విద్వాన్ విశ్వంగారనగానే జ్ఞప్తికి వచ్చేది ''పెన్నేటి పాట'' కావ్యమొకటే. అదే వారి కీర్తి చంద్రికలను ఆంధ్రదేశమంతటా ప్రసరింపజేసినది. ఆ కావ్యముతో విశ్వంగారి పేరు తెలుగునాడులో మారుమ్రోగింది. తెలుగువారి హృదయాలలో ప్రతిధ్వనించింది.

రాయలసీమలో పుట్టి పెరిగిన ఈ కవివరేణ్యుడు తన అనుభవ మూలాధారముతో, ఈ సీమ నిజస్థితిగతులను యథాతథంగా చిత్రీకరించారు. ప్రజల అష్టకష్టాలను చూచి కన్నీరు కార్చిన మానవతావాది ఈయన. తన సీమను గూర్చి తాను అతిశయోక్తిగా చెప్పుకొన్నా ఆ కవి నెవరేమి ఆక్షేపించువారు లేరుకదా! అందుకాయన మనసొప్పలేదు. అందుకు తావియ్యలేదు కూడా. ఎప్పుడో ఈ సీమలో రాసులుగా రత్నాలనుపోసుకొని అమ్మినారట – అప్పుడది పచ్చల బజారు. అది గతించిన వైభవము. మరి నేడో, ఇదొక ఎడారి. ఇక్కడున్నది ఒకే ఒక నది – అది పెన్న. అందులో "ఏదీ నీరు? ఏదీ హోరు? ఏదీ నీటిజాలు? ఇదేనీరు! ఇదే హోరు! ఇదే ఇసుకవాలు." అది ఒట్టి ఇసుక దిబ్బ. ఇప్పుడిక్కడ ఈ సీమవాసుల కన్నీరు తప్ప, నీరు లేదు. ఇక్కడి ప్రజల కడగండ్లను వివరిస్తూ, "నేటి రాయలసీమ కన్నీటి పాట – కోటి గొంతుల కిన్నెర మీటుకొనుచు, కోటి గుండెల కంజరి కొట్టుకొనుచు" వినిపింతునని ఆ కన్నీటి పాటను విశ్వంగారు ఒక మానవతావాదిగా పాడినారు.

పెన్నేటి పాట ఐదు సర్గలుగా వ్రాయబడింది. ఇందలి కథ – ఒక పెద్దరైతు నారపరెడ్డి ఏకైకపుత్రుడు రంగడు. ఆ తండ్రి ఉన్నప్పుడు పొగడినవారందరికీ

అడిగినంత యిచ్చి తుదకు "కొన్ని దినాలకుదస్త్రము సన్నవడం జొచ్చె, కీర్తి సంపద బలిసెన్" అన్నట్లుగా దివాలా తీసినాడు. అప్పుడు

గే॥ నారపరెడ్డీ నారప్పయ్యెను
ఊరి మోతుబరి ఉప్పరియయ్యెను
దారిమోటులో పూరికొట్టమున
చేరెను తోడొక చిన్న రంగడే

ఆ రంగడు తండ్రి గతించిన తరువాత పడిన ఇక్కట్లను, తడి ఆరని కంటితో, ఎద తడబడుతూ, మసకమసగ్గా కనిపించే అక్షరాలను తడుముకొంటూ చదివింపజేసే ఈ కవితకు నిజంగా అమరత్వం సిద్ధించింది. ఆ కష్టముల నొకమారు మనం కొంత పరామర్శింతము.

సీ॥ ఒకరింటి గాటలో ఊరిన గంజెల్ల
నెత్తిపోయుట కెంత యేడ్చినాడొ!
ఒకరింటి దొడ్డిలో నుండిన కసవెల్ల
నూడ్చివేయుట కెంత ఉడికినాడొ!
ఒకరింటి నట్టింటనున్న కొళ్లలనెల్ల
దంచుటకెంత కంపించినాడొ!
ఒకరింట గంపలకున్న రాగులనెల్ల
విసరుటకెంతగా విసివినాడొ!

గీ॥ ఒకరి యింటిలో పిల్లల నూచుటకు, మ
రొక్కరింట పక్కలువేయ, నొక్కరింట
అరవచాకిరీ చేయుట కొఱకు; ఎంత
యెంత దురపిల్లెనో వాని యింత యెడద!

గీ॥ కటికకారము సంగటి గుటకవడక
ఎన్ని బిందెలనీళ్ళు త్రావించినదియొ!
ఎండు రొట్టిముక్కలు అఱిగింపు గాక
ఎన్ని మిరపగింజల నమిలించినదియొ!

కం॥ ఇవియుం దొరకక పుడిసెడు
గవి నీళ్ళంద్రావి ముడుచుక పరుండిన పా
డు విభావరులెన్నో, లె
క్కవిలే వరి యేది? వల్లకాటి మనుగడన్

ఈ కావ్యంలో రాయలసీమ పలుకుబళ్ళు, నానుడులు, మాటల తీరుతెన్నులు, వ్యవసాయ విధానము, ఆహారవిహారాదులు, సీమవాసుల మనోగతాలు. ఇక్కడ లభించే చిరుఫలాలు, వైద్యవిధానం, ఇక్కడ తిరుగాడే నక్కబావలు, నాగుబాములు,



బొంతగద్దెలు, మంద్రగబ్బలు, ఇత్యాది అసంఖ్య సామగ్రితో విశ్వంగారి కవితా విరూపాక్షుడు తాండవించినాడు. "భాష, అర్థము, భావము, ఛందస్సు అన్నియు ఆ తాండవమునకు ప్రక్క వాయిద్యాలు వాయించినవి." అని రాళ్ళపల్లి వారన్న మాటలో ఎట్టి అతిశయోక్తి లేదు.

విశ్వంగారు మద్రాసు యూనివర్శిటీలో "విద్వాన్" పరీక్ష ముగించిన తర్వాత అందరూ ఈయన్ని "విద్వాన్ విశ్వం" అని పిలవడం మొదలుపెట్టిరి. అదే వారి సార్థక నామధేయమయ్యెను. కాశీ హిందూ విశ్వవిద్యాలయములో సంస్కృత భాషా పరిశోధన సల్పుటకై చేరిరి. కాని, విశేషంగా జబ్బు పడినందువల్ల వదలివేసిరి. మఱల ఆరోగ్యం చేకూరిన తరువాత కీ॥శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సహాయముతో సంస్కృతభాషలో పరిశోధన గావించిరి. ఆ పరిశోధన ఫలితంగానే వీరు సంస్కృతములో కాళిదాసు ప్రణీతమైన రఘువంశం, కుమార సంభవము, మేఘసందేశములను; మాఘ, బాణభట్టు, భారవి, దండి కవుల శిశుపాలవధ, కాదంబరి, కిరాతార్జునీయము, దశకుమార చరిత్రలను తెనుగులో వచన కావ్యములుగా తెనిగించి ప్రచురించిరి. వీరనువదించిన కల్హణకవి "రాజతరంగిణి' ప్రస్తుతము ఆంధ్రప్రభ ఆదివారపు అనుబంధములో ధారావాహికగా ప్రతివారం ప్రచురింపబడుచున్నది.

1938లో వీరు "నవ్యసాహిత్యమాల" స్థాపించి దాని ద్వారా పెక్కు రచనలు వెలువరించిరి. అప్పుడే వీరి ''విరికన్నె" అనబడు పద్యగద్య గ్రంథము ప్రకటింపబడినది. సాహిత్య పిపాసకులను, రచయితలను ప్రోత్సహించు నిమిత్తమై "నవ్య సాహిత్య పరిషత్తు" ఏర్పడగ ఆ పరిషత్తుకు వీరు కార్యనిర్వాహక సభ్యులైరి. 1945లో హైదరాబాదు నుండి వెలువడుతున్న "మీజాన్" తెలుగు దినపత్రిక సంపాదకవర్గంలో వీరు ఒకరుగా పనిచేసిరి. "భారతి" మాసపత్రికలో గ్రంథసమీక్ష శీర్షికను కడుబాధ్యతతో నిర్వహించిరి.

1949లో శ్రీ విశ్వంగారు మద్రాసుకు వచ్చి, అక్కడి "అభ్యుదయ రచయితల సంఘము"నకు కొంతకాలము సంపాదకులుగా పనిచేసిరి. తరువాత 1952లో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక మద్రాసు నుండి వెలువడుట ప్రారంభమైనది. అందులో చాలానాళ్ళు వీరు సంపాదకులుగా పనిచేసి, మంచి పేరు తెచ్చుకొనిరి.

పెన్నేటిపాట తరువాత వీరి "ఒకనాడు" చెప్పుకోదగిన పద్యకావ్యము. ఇది ఆంధ్రప్రభ వారపత్రికలో ధారావాహికగా వెలువడినది. ఇది రాయలసీమలో జరిగిన ఒక వాస్తవ చారిత్రాత్మక సంఘటన. 1893 అక్టోబరు 4వ తారీఖున ఒక యూరోపియన్ సోల్జర్, హిందూ స్త్రీల మానమును రక్షించే ప్రయత్నములో పోరాడిన గూళిపాలెం హంపన్నను కాల్చి చంపినాడు. హంపన్న గుత్తిలోని రైలు గేటుకీపరు. ఆ హంపన్న చరిత్రకు కావ్యరూపమిచ్చి రాయలసీమ వాసుల కీర్తిని ఇనుమడింపజేసిన ధన్యులు విశ్వంగారు. వీరికి శ్రీ తిరుపతి తిరుమల వేంకటేశ్వరుడు ఆయురారోగ్య భాగ్యములనిచ్చి కాపాడుగాత!

(రాయలసీమ రచయితల చరిత్ర రెండవ సంపుటి)

# శ్రీ విద్వాన్ విశ్వంగారు

**- డా॥ దివాకర్ల వేంకటావధాని**

అనంతపుర మండలమునందలి తరిమెల గ్రామమున కవితావలంబమైన కుటుంబములో జన్మించి (21-10-1915), స్వగ్రామమందును, కర్నూలు, ప్రొద్దుటూరులందును సంప్రదాయపద్ధతిని సంస్కృత కావ్య నాటకాలంకారములను తర్కశాస్త్రమును పఠించి, మదరాసు విశ్వవిద్యాలయమున సంస్కృతాంధ్రములు రెండింట విద్వత్పట్టభద్రులై, ప్రాకృతాది భారతీయ భాషలందే కాక ఆంగ్లాది పాశ్చాత్య భాషలందును, అర్థరాజనీతి మనశ్శాస్త్రములందును స్వయంకృషిచే సమగ్ర జ్ఞానము సంపాదించి, పరిశోధన ప్రవీణులై, రాజకీయ రంగ ప్రవేశ సమాసాదిత భారత జనయిత్రీ పాదసేవా పరిపూతులై, కవిగ్రామణులై, బహుభాషా గ్రంథ పరివర్తన పారిణతా పరివర్ధితాంధ్ర భాషా సౌభాగ్యులై, పాత్రికేయ ప్రముఖులై, వాగ్మివతంసులై, విమర్శన విద్యావిచక్షణులై, వ్యాసరచనా విశారదులై, వివిధ సారస్వత సంఘ సభ్యతా విభ్రాజమానులై, బాలవాఙ్మయ బ్రహ్మలై, బహుపత్రికా ప్రవేశిత పరమానందకర శీర్షికా పరంపరాపరితోషితాంధ్ర పాఠక జనహృదయసముదయులై, మృదు మధురానువాద మణిమయ పాత్రికానీతనైకనాక వాణీ హృద్యపద్య కావ్య రస సంతర్పిత రసికభసల విసరులై, ఉజ్జ్వలోపన్యాస కదంబ కాదంబినీ వర్షిత భావధారా వర్జిత శ్రోతృజనచాతక సంతానులై శుభ్ర యశస్సు చూఱగొన్న జనతా మానసతమో వల్లికా శస్త్రులు శ్రీ విద్వాన్ విశ్వరూపశాస్త్రులుగారు.

కవితా పాండితులు శ్రీ విద్వాన్ విశ్వంగారి కానువంశికములైనవి. వారి పితామహులు రుద్రాక్ష విభూతి మాహాత్మ్యముల వంటి ప్రబంధములను, సక్కుబాయి వంటి హరికథ లిరువదింటికి పైఁగను విరచించి వాసికెక్కిన కవిగ్రామణులు. వారి పితృపాదులనువదించిన మానసబోధ, పరమార్థ సారము అను శంకరకృతులు వావిళ్ళవారిచే ప్రచురింపబడి ప్రచారము గాంచినవి. శ్రీ విద్వాన్ విశ్వంగారప్పటి పరిస్థితుల ననుసరించి తొలుత రాజకీయరంగమున ప్రవేశించి అవిరళ దీక్షతో దేశ ప్రజాసేవ కావించి యుండిరి. అనంతపుర మండల జాతీయ సభకును, (మండల) లోకజన సంఘమునకును, మండల క్షామనివారణ సభకును, మండలాంధ్ర మహాసభకును ప్రధాన కార్యదర్శులుగను, జిల్లా రైతు మహాసభకుపాధ్యక్షులుగను వారు శ్రీ సంజీవరెడ్డి ప్రభృతి నాయకులతోఁ గలసి చేసిన సేవ ప్రశంసాపాత్రమైనట్టిది. కొన్నాళ్లు వారు కారాగారశిక్షకు గురియై శ్రీరాజాజీ ప్రకాశం గోపాలరెడ్డి ప్రముఖ నాయకాగ్రణుల సాహచర్యమున శిక్షను గూడ సంతోషముగా ననుభవించిరి. రాజకీయ రంగప్రవేశమే శ్రీ విశ్వంగారిని కేవల పాఠశాలా పండితులుగా కాక పాత్రికేయ ప్రముఖులుగా పరిణమింపఁజేసినది. తొలుత వారు మీజాన్ పత్రికకుప సంపాదకులై, తరువాత ప్రజాశక్తి దినపత్రికకు సహాయ సంపాదకులై, పిమ్మట అనంతపురమున వెలసిన నవ్యసాహితీ పక్షపత్రికకు సంపాదకులై, అనంతరము మదరాసు నగరము చేరి ఇంటింట విజ్ఞానమాలకు ప్రధాన సంపాదకులై సప్త సంవత్సర సంపాదకత్వానుభవముతో ఆంధ్రప్రభా సచిత్రవారపత్రికకు నిర్వహణ సంపాదకులుగా చేరి నిరంతర కృషి కావించియుండిరి. తరువాత వారు ఆంధ్ర దినపత్రికకును, ఆంధ్రజ్యోతి దినపత్రికకును, మరల ఆంధ్ర దినపత్రికకును సహాయ సంపాదకత్వము వహించి 1967 నుండి నేఁటివఱకును ఆంధ్రప్రభా సచిత్రవారపత్రికా నిర్వహణ సంపాదకులుగా పనిచేయుచు పత్రికా నిర్వహణమున ప్రముఖపాత్ర వహించియున్నారు. ఈ విధముగా నాంధ్రమునందలి ప్రముఖ పత్రికలలో శ్రీ విశ్వంగారి ప్రతిభా పాండితీ ప్రపంచ జ్ఞానముల ప్రాపున ప్రశస్తి వహింపని పత్రిక లేదని చెప్పవచ్చును. వారివలన ఆ పత్రికలకును ఆ పత్రికల వలన వారికిని కలిగిన ప్రచార ప్రకర్షలు సర్వవిదితములు.

శ్రీ విద్వాన్ విశ్వంగారి వైదుష్యము వలెనే సాహిత్య సేవయు వైవిధ్య శోభితమై నట్టిది. వారు కావ్యములు నిర్మించిరి; కథలు కల్పించిరి; విమర్శలు వెలయించిరి; సమీక్షలుసంతరించిరి; అసంఖ్యాకములైన అనువాదముల నావహించిరి; వారి ప్రథమ కావ్య సంపుటము 1935లో ప్రచురింపఁబడి డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారిని కృతిపతిగా వరించినది విరికన్నె, పాపం, రాతలూ గీతలూ, నా హృదయం మున్నగు లఘుకృతులను, పెన్నేటి పాట, ఒకనాడు అను కావ్యములును, వారి భావనా వైభవమునకును, పాండితీ పాటవమునకును, పూర్వాధునిక కవితా సంప్రదాయ సమన్వయ కౌశలమునకును పట్టుఁగొమ్మలై అసంఖ్యాక రసిక హృదయముల నలరించినవి. ఇవిగాక బహు పత్రికలలో ప్రచురితములై పాఠక పరంపరల పరవశీకరించిన వారి కావ్యఖండములు, పద్యగేయములు, వచన పద్యములు పది సంపుటములను పూరింపఁగలిగినవున్నవి. అవి పుస్తక రూపమున ముద్రితము లగుచో, నాధుని కాంధ్ర కవితా వియత్తలమున విశిష్ట విభాప్రసారకములైన తారకములై విలసిల్లుననుటలో విప్రతిపత్తి లేదు.

విద్వాన్ విశ్వంగారు సంస్కృతమునుండియు పాశ్చాత్య భాషలనుండియు నాంధ్రీకరించిన గ్రంథ పరంపర అపరిమిత సంఖ్యాకమైనది. అందు నాటకములు, నవలలు, కథలు, కావ్యములు, సిద్ధాంత గ్రంథములు మున్నగునవెన్నియో యున్నవి. వైదిక మంత్రముల నుండి సర్వ భారతీయ భాషలనుండియు రత్నప్రాయములైన ఋఙ్మంత్రములను, హృద్యములైన పద్యములను సేకరించి, ఆంధ్రీకరించి, వారు తత్ప్రసూన పరిమళ భాసురమైన భారతీయ కవితా కల్పకమును సృజించి, ఆంధ్రారామము నవనీచర నందనారామము కావించియున్నారు. చెకోవ్ మున్నగు

ప్రసిద్ధ రష్యన్ రచయితల కథలను, నాటకములను వారాంధ్రీకరించి రష్యన్ సారస్వత సౌరభముచే నాంధ్ర విబుధ మధుకరముల కాప్యాయనమావహించియున్నారు. రోమారోలా ప్రపంచ ప్రసిద్ధ నవలారాజమును మానవుడను పేరను, జగన్నాటక పితామహులైన ఇబ్సన్, బెర్నార్డుషాల నాటకములను సనామ సముచిత నామములతోడను, ఐరిష్ నవలాకారుడు ఓఫ్లేహార్టీ రచించిన ప్రసిద్ధ నవలారత్నమును భూమియను పేరను అనువదించి వారాంధ్రుల కందిచ్చియున్నారు. పామీదత్తు భారతదేశమును గుఱించి వ్రాసిన సహస్రపత్ర శోభితమైన యుద్గ్రంథమునకు వారొనరించిన పరివర్తనము 1948లోనే ప్రచురింపబడి ప్రశంసలనందుకొన్నది. వారతి పరిశ్రమతో చేసిన అధర్వవేదానువాద భాగమముద్రితమై అట్లే యుండి పోయినది. రవీంద్ర కవీంద్రుని నాటకములకును పద్యములకును వారావటించిన అనువాదములు, వీడ్కోలు; కర్ణకుంతి, సతి, ముక్తకములు మున్నగునవి మాధురీ మార్దవములందు మూలముతో తౌల్యము వహించుచున్నవి. సంస్కృత సారస్వతోదన్వద్రత్నములనఁదగిన కాళిదాస మాఘ భారవుల కావ్యములకును, కాదంబరీ దశకుమార చరిత గద్య కావ్యములకును వారొనరించిన ఆంధ్రానువాదము లపార ప్రచారమునంది వారి పాండితీ ప్రౌఢితోపాటు వచన రచనా వైచక్షణ్యముతో కూడ విదగ్ధ జనులకు విందు చేసినవి. ఈ విధముగా అనువాదముల ద్వారా విశ్వం గారాంధ్రమున కందిచ్చిన స్తుత్యసాహిత్య మనన్య సామాన్యమైనట్టిది. అధ్యక్ష మహాశయా! తమ రసజ్ఞతా మసృణ భావములచే నాకర్షింపఁబడి తమ్ము వరించిన మాన్యలైన శతాధిక కృతికన్యలలో తెలుఁగు పొలుపు నలవరించుకొన్న వైశ్వరూపి వియచ్చర కాదంబరీ కన్య తమ స్మృతిపథమున నున్నదో లేదో?

వ్యాసరచయితలలో శ్రీ విశ్వంగారికున్న స్థానము విశిష్టమైనది. సుమారు నలువది ఏండ్ల క్రిందనే వారు భారతిలో రచనలు ప్రచురింపనారంభించిరి. వానిలో సాహిత్య వ్యాసములున్నవి. సరస పద్యగేయములున్నవి; సాహిత్య సమీక్షలున్నవి. ఇతర పత్రికలలో గూడ వారు వెలయించిన సమీక్షలనేకములు. వారి సమీక్షలు వట్టి పైచూపులు కాక తత్తత్ప్రక్రియా విశేష నివేదకములై యుండుట యొక విశేషము. వారు ప్రకటించిన సాహిత్య విమర్శలు సంఖ్యలో వలెనే సారములో సైతము సంస్తుత్యములైనట్టివి. 'కవిత్వమంటే' అను వారి బృహద్వ్యాసమును, ఆంధ్రవాఙ్మయ చరిత్రలో నేకదేశమై దక్షిణ భారత గ్రంథనిధివారిచే ప్రకటింపఁబడిన నవ్య కవితాధ్యాయమును విషయగంభీరములై విద్వాంసులకు గూడ శిరోధార్యములైనవి. రాజకీయరంగమున వర్తించినప్పుడు వారు ఫాసిజంను గూర్చియు, స్వాతంత్ర్యమును గూర్చియు, భారతదేశమునుగూర్చియు,జాతీయోద్యమమును గూర్చియు వ్రాసిన వ్యాసములును, లెనిన్, స్టాలిన్ వంటి నాయకుల జీవితములును యువకులలో స్వతంత్ర జాతీయ భావములను రేకెత్తించినవి.



బహు పత్రికలలో విద్వాన్ విశ్వంగారు వ్రాసిన భావగర్భితములైన శీర్షికలు పాఠకుల నపరిమితముగా నాకర్షించినవి. ఆంధ్రప్రభా వారపత్రికలోని 'తెలుపు నలుపు' అను శీర్షికయు, ఆంధ్రపత్రిక యందలి 'అవీ-యివీ' అను శీర్షికయు, ఆంధ్రజ్యోతి యందలి 'ఈవేళ, టీకా టిప్పణి' అను శీర్షికలును, ఆంధ్రప్రభ దినపత్రికలో మొదలుపెట్టి యిప్పుడు వారపత్రికలో కొనసాగించుచున్న 'మాణిక్యవీణ' అను శీర్షికయు శ్రీ విశ్వంగారి నిశిత పరిశీలనమునకును, లోకజ్ఞానమునకును, రచనా కౌశలమునకును నిదర్శనములై ఆ పత్రికల ప్రచారమున కనేక విధముల తోడ్పడినవి. శ్రీ విశ్వంగారు పత్రికారంగమందే కాక పరిశోధనా రంగమందును కావించిన కృషి ప్రశంసా పాత్రమైనది. విద్వత్పరీక్షలందుత్తీర్ణులైన పిమ్మట వారు కాశీ హిందూ విశ్వవిద్యాలయమున నాచార్యపట్టము పడయుటకై సంస్కృతమున ఖండకావ్యములను విషయముపై గణనీయమైన పరిశోధన కావించిరి. మదరాసు వచ్చిన పిమ్మట బాలభారతిలో శిశు మనస్తత్త్వముపై పరిశోధన సాగించుటే కాక మదాం మాంటిసరీ వ్రాసిన ప్రధాన గ్రంథములను "శిశుహృదయము, శిశు రహస్యము" అను పేర్లతో నాంధ్రీకరించి యుండిరి. వారు బాలబాలికల కొఱకు వ్రాసిన యేఁబది కథలను దేశి కవితామండలి వారైదు సంపుటములుగా ప్రచురించియున్నారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించిన విజయ విలాసమునకు సంపాదకులై వ్రాసిన పీఠిక వారి పరిశోధన ప్రావీణ్యమునకు నిదర్శనము. పదబంధ పారిజాత గ్రంథ సంపాదకులలో వారొకరు.

విద్వాన్ విశ్వంగారు రాజకీయ సాంఘిక సారస్వత విషయములను గూర్చి వివిధప్రదేశములందుఁ గావించిన యుపన్యాసములు భావగాంభీర్యమునకును విషయ వైశద్యమునకును బట్టుఁగొమ్మలై వారి కపారమైన కీర్తి కలిగించినవి. ఆకాశవాణిలో వారొసంగిన భాషణోపన్యాసములు వందకుఁ బైఁగా నున్నవి. వానిలో జ్యోతిషము ద్వారా భారత కాలనిర్ణయము మున్నగునవి పరిశోధన పాండిత్యములకు నిలయములై విద్వచ్ఛ్రోతల వినుతుల నందఁజాలినవి. ఆకాశవాణిలో ప్రసారితములైన వారి నాటకములనేకములు. అందులో విక్రమోర్వశీయ నాగానందములును, యుద్ధం మాకొద్దు పరంపరలో వ్రాయఁబడిన పంచ నాటకములును బహుళ ప్రచారము పొందినవి.

శ్రీ విశ్వంగారు బహు సారస్వత సంఘములలో కార్యనిర్వాహకులును సభ్యులునై సాహిత్యమున కఖండమైన సేవ కావించిరి. 1938లో వారు నవ్యసాహిత్య మాలకు సంపాదకులును ప్రచురణకర్తలునై యుండుటే కాక నవ్య సాహిత్య పరిషత్కార్య వర్గమున సభ్యత్వము కూడ వహించిరి. కవితా సాహిత్యములు జీవిత వికాసమునకు, సామాన్య ప్రజల అభ్యుదయమునకు, సమాజ సంక్షేమమునకు తోడ్పడుచు రసవన్మనోహరములై యుండవలెనని వారి విశ్వాసము. సాహిత్య

విహంగము ప్రజాసంక్షేమ రసానంద పతత్త్రములతో నెగురుచు పతితలను ప్రగతి గమ్యమునకుఁ గొనిపోవలెనని వారి ఆకాంక్ష. “నీవు చెప్పునది నా కసమ్మతము కావచ్చును. కాని చెప్పుటకు నీకుఁగల హక్కును నేనెల్లప్పుడును సమర్థింతు” నని సర్వజనులకును వాక్స్వాతంత్ర్యము నొసంగు పరాసు తత్త్వవేత్త వాల్తేరు సిద్ధాంతముపై వారికభిమాన మెక్కువ.

శ్రీ విద్వాన్ విశ్వంగారి బహుముఖ ప్రజ్ఞ కలరి మదరాసునందును, ఆంధ్ర దేశములోని పలు నగరములందును గల అనేక సంస్థలు వారిని గౌరవపూర్వకముగా సమ్మానించినవి. చెన్నపురి ఆంధ్ర మహాసభ, కళాసాగర కళాభారతులు, కడప మండల రచయిత సంఘము, వివిధ కళాశాలా సంఘములు మున్నగునవి వానిలో కొన్ని మాత్రమే. విద్యార్థిగా నున్నప్పుడే వారు గద్వాలలో జరుగు వార్షిక సాహిత్య సభల కరిగి, కవితా పరీక్షలో నుత్తీర్ణులై, కవి సత్కారమును బొందియుండిరి. షోడశ వర్షముల వయస్సున పొందిన ఆ తొలి సమ్మానము వారి కమితానందము నొసంగి సాహిత్యరంగమున కృషి చేయుటకు ద్విగుణీతమైన యుత్సాహ మొసంగినది. ఆ యుత్సాహము తోడనే వారు శతాధిక గ్రంథములురచించి ఆంధ్రభాషా యోష కభినవాలంకృతులందిచ్చిరి. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమిలో వారారంభము నుండియు పలుసార్లు సామాన్య సంఘ సభ్యులుగనో, కార్యవర్గ సభ్యులుగనో నియుక్తులై తత్కార్యక్రమములందుత్సాహమున పాల్గొనియుండిరి.

శ్రీ విద్వాన్ విశ్వంగారు సాహిత్య రాజకీయ రంగ ద్వితీయకృత సేవా సమాసాదితసద్యశః సమాక్రాంత హరిదంతరులు, నిర్మహృదంతరులు, పత్రికా సంపాదకత్వ నిర్వహణ పరిణత ప్రతిభా పరిప్రాప్త విశ్వవిజ్ఞాన విరాజితులు, సర్వాంధ్ర నగరీ పరిపూజితులు; ప్రాచీనాధునిక కవితారీతి విరచిత కృతి వితతి సమావర్జిత రసజ్ఞ మానసులు, దీనజన సేవాదళితైనసులు; అధర్వ వేద పరభాషా కథాకావ్యానువాద ప్రదర్శితాఖండ పాండితీ శౌండీర్యగణనీయులు, మనీషి జనమాననీయులు. పరమార్థ ప్రవణులే కాని పరార్థ ప్రవణులు కారు; స్వాతంత్ర్య ప్రియులే కాని స్వేచ్ఛాప్రియులు కారు; సౌందర్యతత్పరులే కాని సుందరీ తత్పరులు కారు; పుణ్యగుణ లక్షణులే కాని పుణ్యజన లక్షణులు కారు. ఆంధ్ర గీర్వాణ భాషాభ్యుదయ హేతువులు, సనాతనాధునాతన సంప్రదాయ సేతువులు, శాస్త్ర సంవిత్సముద్ర పారీణులు, దేశ ప్రసూచరణ సేవాధురీణులు – అధ్యక్ష మహాశయా ఏతాదృశ గుణగణభూషితులైన శ్రీ విద్వాన్ విశ్వంగారికి ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి విశిష్ట సభ్యత్వముతో పాటు తచ్చిహ్నములైన అమూల్యాంబర స్వర్ణపతకములను గూడ ప్రసాదించి గౌరవింప వేడుచున్నాము.

(18-1-1976న ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సమావేశమున చేసిన ప్రసంగ పాఠము)



# విద్వాన్ విశ్వంగారి సాహిత్యంలో స్థూల సూక్ష్మరూపాలు

– యాదాటి కాశీపతి

కండ లేక ఎండిపోయి
బెండువారినా సరే!
తిండిలేక, తుండులేక
పండవారినా సరే!
నిండుమనసు, నిజాయితీ,
పండువయసు, పట్టుదలా,
దండిచేయి, ధర్మదీక్ష
పండించును గుండెలలో

ఎవరిదీ వ్యక్తిత్వం? ఇంతటి మహోన్నత వ్యక్తిత్వంగల మహనీయుడెవరు? ఈ మాటలన్నది ఎవరు ఎవరి గుఱించి?

తొలిసారి సుమారు మూడున్నర దశాబ్దాల క్రితం చేతికందిన పుస్తకాన్నంతా చకచకా చదవడాన్ని అలవాటు చేసుకున్న రోజుల్లో, కొన్ని సందర్భాలలో పుస్తకం చేతికందకపోయినప్పటికీ మరెవరో తమ చేతిలో పుస్తకాన్ని పెట్టుకుని చదువుకుంటున్నప్పుడు కూడా ఆ పుస్తకంలోకి తొంగిచూచే అలవాటు ఉన్న రోజుల్లో రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు తోటి ప్రయాణికుడొకరు చదువుతున్న పుస్తకంలోనికి తొంగిచూచినప్పుడు కనిపించిన మాటలవి. రాయలసీమ ప్రాంతంలోని ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టి యవ్వనంలో అడుగుపెట్టినవారెవరికైనా అటువంటి వర్ణన ఆకర్షణీయమే అవుతుంది. ఎందుకంటే అక్కడి వాతావరణం ఆ వర్గానికి చెందిన ఆ వయసులోని వ్యక్తులపై ఆ విధమైన వ్యక్తిత్వ ప్రభావాన్ని పడవేస్తుంది. ఆ కారణంచేతనే తోటి ప్రయాణీకుడికి అదే ఆ పుస్తకం చదువుతున్న వ్యక్తికి ఇబ్బంది కలుగుతుందనే భావన కూడా లేకుండా ఆయనతో మాటలు కలిపేను. ఆ పుస్తకం గుఱించి వివరాలడిగేను. ఆ పుస్తకం గుఱించి తెలుసుకోవాలనే నాలోని జిజ్ఞాసను గమనించి ఆ వ్యక్తి ఆ పుస్తకాన్ని నా చేతిలో పెట్టేడు. అట్టమీద పేరు చూశాను. అది పెన్నేటిపాట కావ్యం. రచయిత విద్వాన్ విశ్వం. విద్వాన్ విశ్వం గురించి నేను కొంత విన్నాను. ఆయన అనంతపురం జిల్లా వాసి అని, తరిమెల గ్రామంలో ఆయన జన్మించారని, ఆయన పత్రికా రచయిత అని కూడా విన్నాను. అనంతపురం జిల్లాకు చెందిన విద్వాన్ విశ్వం వ్రాసిన కావ్యం కావడంతో అదే జిల్లాకు చెందిన నాకు ఆ కావ్యంపట్ల ఆత్మీయతాభావం మరింత పెరిగింది. రైలు ప్రయాణంలోనే పెన్నేటిపాటను చదవడం పూర్తిచేశాను. నేను తొలుత ఉటంకించిన పంక్తులు అవి మనిషి వ్యక్తిత్వాన్ని వర్ణిస్తూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=681**

*** * ***